జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 8 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 7

# 17, 18 వార్డు సమస్యలను తీర్చే భాధ్యత నాది



ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి: 17, 18 వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆమ్ బజార్ వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీరు తీసుకోవాలని కోరారు. మీరు గెలుపించిన ఎమ్మెల్యేగా నేను ఉన్నానని, రాష్టంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, వ్యాపార ప్రముఖులు అందరు ఆలోచన చేయాలన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన ముందుగా భాధ పడే వ్యక్తిత్వం నాదని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున

మిగతా 2 లో...



# పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పాల్వంచ ,కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 7 ,ప్రజాజ్యోతి: పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయ సమాకూరుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీలో గ్రామీణ కుటుంబాల జీవనోపాధి స్థాయి మెరుగుదల లక్ష్యంగా నిర్వహించిన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ అవసరాలకు సరిపడా ఆదాయం లభించడంతో పాటు పోషక విలువలు గల ఆహారం అందుబాటులోకి వస్తుందన్నారు, లబ్ధిదారులు

మిగతా 2 లో...

# మిషన్ పదవ తరగతి పోస్టర్ ను ఆవిష్కరించిన డీఈవో

- చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యం
- డీఈవో నాగలక్ష్మి

పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ పదవ తరగతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి శనివారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ పదవ తరగతి" కార్యక్రమం అభినందనీయమని అన్నారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయని, కొత్తగూడెం జిల్లాలోని 111 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు వివరించారు. ఇందు లో భాగంగా మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండవ స్థానానికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్ కు రూ.2 లక్షలు,

మిగతా 2 లో...




# 51 మంది మావోయిస్టుల లొంగుబాటు

- బీజాపూర్ లో 30 మంది మావోయిస్టుల లొంగుబాటు
- సుక్మాలో 21 మంది మావోయిస్టుల లొంగుబాటు
- లొంగిపోయిన మావోయిస్టులపై కోటి 61 లక్షల రివార్డ్

చర్ల, ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి ): ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మూడు రోజుల పర్యటన కోసం ఛత్తీస్ గఢ్ కు చేరుకున్నప్పటికీ, బస్తర్ జిల్లాలో ఒక జిల్లా తర్వాత మరో జిల్లా మావోయిస్టులు లొంగిపోతున్నారు.శనివారం బీజాపూర్ లో 30 మంది మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ 30 మంది మావోయిస్టుల పై 85లక్షల రివార్డ్ ప్రకటించారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం నియాద్ నెలనార్" పునరావాస విధానంతో ప్రభావితమై, డి వి సి ఏం తో సహా మొత్తం 30 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 20 మంది మహిళా మావోయిస్టులు , 10 మంది పురుష మావోయిస్టులు ఉన్నారు. ఈ 30 మంది మావోయిస్టులకు మొత్తం 85లక్షల రివార్డును ప్రకటించారు. లొంగిపోయిన ఈ మావోయిస్టులందరూ కాల్పులు, ఐ ఈ డి పేలుళ్ల దహనం వంటి సంఘటనలలో పాల్గొన్నారు అని అధికారులు అన్నారు .సిఆర్ పిఎఫ్ డిఐజి దేవేంద్ర సింగ్ నేగి, పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర యాదవ్, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఉలాండన్ యార్క్, డిఎస్పీ శరద్ జైస్వాల్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వినీత్ సాహు

మిగతా 2 లో...






## 17, 18 వార్డు సమస్యలను తీర్చే భాధ్యత నాది

(మొదటి పేజీ తరువాయి...)

అత్యధికంగా యువతకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అధికారంలో లేని రాజకీయ పార్టీల మాటలు నమ్మవద్దని, అధికార పార్టీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వ్యాపారస్తులు జుగల్ కిషోర్ ఖండేల్వాల్, మురళి, నారాయణదాస్ లాహోటి, రాచర్ల వెంకటేశ్వర్లు, గౌరీశెట్టి పురుషోత్తం, కొప్పురావురి భాస్కర రావు, రామిశెట్టి జగన్నాథం, అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ కె జానీ, వ్యాపారస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిషన్ పదవ తరగతి పోస్టర్ ను ఆవిష్కరించిన డీఈవో

(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ.1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ.10వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని , విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం సైదేశ్వర రావు , శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు శ్రీహరిరావు, మేనేజర్ ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ జగదీష్, సంబంధిత సిబ్బంది, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గందె పద్మ గెలుపు కోసం ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గందె పద్మ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గందె పద్మ చేతి గుర్తుపై వార్డు ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో లేని పార్టీలు మాయమాటలు చెప్పేందుకు ప్రజల వద్దకు వస్తారని, వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలిచి ఇల్లందు మున్సిపాలిటిపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గందె సదానందం, పెండేకట్ల యాకయ్య, పడిదల నవీన్, ఇమామ్, వెంకన్న, గందె సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం





(మొదటి పేజీ తరువాయి...)

కోళ్లను శ్రద్ధతో, సరైన సంరక్షణతో పెంచు తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 50 యూనిట్లను గాను, 50 మంది మహిళా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 20 చొప్పున కోడి పిల్లలను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రతి లబ్ధిదారులకి 10 కిలోల కోళ్ల దాణా తో పాటు అవసరమైన ఫీడర్లు కూడా అందజేశారు. అదేవిధంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పెరటి కోళ్ల పెంపకంలో పాటించాల్సిన ప్రాథమిక అంశాలు, కోళ్లకు అందించాల్సిన ఆహారం, నివాస ఏర్పాట్లు, వ్యాధుల నివారణ, టీకాల నిర్వహణ తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఎన్ ఎం ఆర్ ఐ, హైదరాబాద్ కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డా. యోగేష్ దడేకర్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని వివరించారు. ఐడీఓ గట్టుమల్ల డా. కపిల్ శర్మ పెరటి కోళ్ల పెంపకాన్ని దీర్ఘకాలిక జీవనోపాధిగా అభివృద్ధి చేసుకునే విధానాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామవరం పశు వైద్యులు డాక్టర్ ఆనందరావు, సంబంధిత శాఖల అధికారులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామస్తులు , లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 51 మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి...)

ఇతర అధికారుల ముందు మావోయిస్టులు లొంగిపోయారు. పోలీసులు లొంగిపోయిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి 50,000 రూపాయల నగదు అందించారు. 2024 నుండి మొత్తం 918 మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారని, 2025 నుండి మొత్తం 1,163 మంది మావోయిస్టులను అరెస్టు చేశారని గమనించాలి. ఇంకా, వివిధ ఎన్ కౌంటర్లలో 231 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికారులు అన్నారు .

**సుక్మాలో 21 మంది మావోయిస్టుల లొంగుబాటు :**

ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో శనివారం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా అధికారులు పెద్ద విజయాన్ని సాధించారు . 14 మంది మహిళలతో సహా ఇరవై ఒక్క మావోయిస్టు క్యాడర్లు ఆయుధాలు మందుగుండు సామగ్రితో పాటు అధికారులు ముందు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులపై 76 లక్షల రివార్డును ప్రకటించారు.లొంగిపోయిన కార్యకర్తలు దర్భా డివిజన్, సౌత్ బస్తర్ డివిజన్, ఒడిశాలోని కె కె బి యెన్ డివిజన్ , ఇంద్రావతి ఏరియా కమిటీలో చురుకుగా ఉన్నారు. వీరిలో ముగ్గురు డి వి సి ఏం ర్యాంక్ కేడర్లు, ఐదుగురు ఏ సి ఏం ర్యాంక్ కేడర్లు 13 మంది పార్టీ సభ్యుల ర్యాంక్ కేడర్లు ఉన్నారు.

**ఆయుధాలు , పేలుడు పదార్థాలు అధికారులు అందచేశారు .**

సుక్మా జిల్లా పోలీసులు స్పెషల్ పోలీస్ ఆపరేషన్స్ (ఎస్ పీ ఓ ) సంయుక్త ప్రయత్నంగా శనివారం మావోయిస్టులు లొంగిపోయారు . ఛత్తీస్ గఢ్ ప్రభుత్వ పునరావాస విధానం "పునా మార్గెం – పునరావాసం నుండి పునరుత్పత్తి" ప్రచారం ద్వారా ప్రేరణ పొంది జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చారు అని అధికారులు అన్నారు .బస్తర్ రేంజ్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి. సుందర్ రాజ్ ఐ పీ ఎస్ సుక్మా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ ఐ పీ ఎస్ , సి ఆర్ పీ ఎఫ్ , డి ఐ జి ఆనంద్ సింగ్ రాజ్ పురోహిత్, ఇతర సీనియర్ అధికారులు లొంగిపోయే సమయంలో పాల్గొన్నారు. పోలీసుల ప్రకారం మారుమూల ప్రాంతాలలో కొత్త భద్రతా శిబిరాలు, మెరుగైన రోడ్డు కనెక్టివిటీ, నిరంతర విజయవంతమైన కార్యకలాపాలు అభివృద్ధి పథకాల ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉపయోగపడుతున్నాయి అని అధికారులు అన్నారు .సుక్మాలో శాంతి అభివృద్ధి వైపు







ఈ లొంగుబాటు ఒక పెద్ద మార్పును సూచిస్తుంది అని సుక్మా పోలీస్ సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ అన్నారు. మిగిలిన కార్యకర్తలు హింసను విడనాడి లొంగిపోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. వారికి భద్రత, పునరావాసం గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి పోలీసులు కట్టుబడి ఉన్నారు అని అన్నారు .బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందర్ రాజ్ దీనిని బస్తర్ లో శాంతిని నెలకొల్పడంలో గణనీయమైన విజయంగా అభివర్ణించారు.భద్రతా దళాల చర్యలు, అభివృద్ధిని చేరుకోవడం ప్రజల విశ్వాసం మావోయిస్టు సంస్థ మూలాలను బలహీనపరుస్తున్నాయి అని 'పునా మార్గెమ్' ద్వారా, హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు.

# దండు సారయ్య గడపగడపకు ప్రచారం





**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి శివ శక్తి దండు సారయ్య (సారిక చౌదరి) ను గెలిపించాలని కోరుతూ శనివారం వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టాలలో పాలుపంచుకుంటూ, వారికి అండగా ఉంటున్న తనను గెలిపించాలని దండుసారయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి దండు సారయ్య కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డు ప్రజలు అందరూ తనను ఆదరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గొపగాని రాజు కు మద్దత్తుగా టీడీపీ పార్టీ నేతల ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపగాని రాజు గౌడ్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం టిడిపి మండల పార్టీ, కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపగాని రాజు గెలుపు కోసం మండల టిడిపి పార్టీ కృషి చేస్తుందని, వార్డు ప్రజలు చేదు గుర్తుపై ఓటు వేసి రాజు ను గెలిపించాలని కోరారు. యువకుడు, వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపగాని రాజు ను వార్డు ప్రజలు ఆదరించి, ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ మూల మధుకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ పెండేకట్ల యాకయ్య, టిడిపి నాయకులు పుట్ట ఉపేందర్ యాదవ్, క్లింట్ రోచ్, కాంగ్రెస్ నాయకులు పర్రె శ్రీనివాస్, యండి ఇబ్రహీమ్, ఎండి ఖాజా గౌస్ మోహినిద్దీన్, రాజూరి మంజుల, కంటే రాజు సలేంద్ర వెంకన్న, జడల విజయలక్ష్మి, సలేంద్ర లక్ష్మి, జడల కృష్ణవేణి, రేఖ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ యోగేశ్వర స్వామి 27వ వార్షిక మహోత్సవం

- **అభిషేకాలు, హోమాలు, అన్నప్రసాద వితరణతో భక్తుల సందడి**





**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల నామవరం గ్రామంలో వెలసిన ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ యోగేశ్వర స్వామి వారి 27వ వార్షిక మహోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు శాస్త్రోక్తంగా ప్రారంభమై భక్తుల మంత్రోచ్చారణల మధ్య కొనసాగాయి. అనంతరం హోమ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి విశేష పూజలు చేశారు.ఈ మహోత్సవంలో గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి వందల సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా చర్యలు తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనాలు, పూజలు, ప్రసాద పంపిణీ సజావుగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించారు.స్వామివారి అనుగ్రహంతో కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## రంప రమ్య గెలుపుకై ఇంటింటి ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రంప రమ్య గెలుపుకై శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చెపట్టారు. వార్డు ప్రజలు ఆదరించి ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రంప రమ్య చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డు సమస్యల పట్ల అవగాహన, విద్యావంతురాలు కావడం వల్ల ప్రజల పక్షాన నిలిచి అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వార్డు ప్రజలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఓట్ల కోసం వచ్చే ఇతర పార్టీల వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాన్సన్, పెద్దినేని హరిబాబు, రాఘవరపు రాకేష్, ఆముదాల శ్రీను, బంటు రామ్మూర్తి, బాల ప్రసాద్, అక్బర్, పండు, కమల్, మధు, గంగరాజు, కుమార్, శ్రీను, ఐలయ్య, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ప్రచారం

- **బ్యాటరీ సైకిల్ పై వికలాంగుడి ప్రచారం**
- **బిఎస్పి అభ్యర్థి మధు సార్ ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థన**



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** సాధారణంగా ఏ ఎన్నికలైనా ఆయా పార్టీల అభ్యర్థులు, అనుచరులు ప్రచార వాహనాలతో పాటు ఓపెన్ టాప్ జీపులు, ఆటోలలో ప్రచారం చేయటం మనం చూస్తూనే ఉంటాం. కానీ ఓ వికలాంగుడు మాత్రం వినూత్నంగా బ్యాటరీ సైకిల్ పై ప్రచారం చేస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు బీఎస్పీ అభ్యర్థి మాటేటి మధు సార్ గెలుపు కోసం వికలాంగుడు సాయి తన బ్యాటరీ సైకిల్ పై సౌండ్ బాక్స్ ను ఏర్పాటు చేసుకొని ఇంటింటికి తిరగడంతోపాటు ప్రధాన కూడళ్లలోని వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ బిఎస్పీ అభ్యర్థి మధు సార్ ను గెలిపించాలని అభ్యర్థిస్తున్నాడు. ఇలా బ్యాటరీ సైకిల్ పై వికలాంగుడు సాయి ప్రచారం చేయడంతో ప్రజల నుండి కొంత అనూహ్య స్పందన రావడం జరుగుతుంది. విద్యావంతుడు, సుమారుగా 18 ఏళ్లకు పైగా మీడియా రంగంలో అనుభవం, వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న మాటేటి మధు సార్ ను ఆదరించి ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డు ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలుపు కోసం ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఐక్య కూటమి బలపరిచిన 18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని పాబోలు స్వాతి మణికిరణ్ ను గెలిపించాలని కోరుతూ శనివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. గత మున్సిపల్ పాలకవర్గంలో కౌన్సిలర్ గా పని చేసిన అనుభవం, వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందని, తనను ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదాలు తనకే ఉన్నాయని, ఈనెల 11న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, పాబోలు మణికిరణ్, గౌరిశెట్టి విజ్ఞాన్, గౌరిశెట్టి లావణ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- **బిజెపి అభ్యర్థులను గెలిపించండి**



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని మాజీ ఎంపీ, బిజెపి నాయకుడు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 17 మంది బిజెపి అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, వారిని ప్రజలు ఆదరించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార సమయంలో ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని, గత, ప్రస్తుత ప్రభుత్వాలను చూసి ప్రజలు విసుగు చెందారన్నారు. ఇల్లందు అభివృద్ధికి బిఆర్ఎస్, కాంగ్రెస్ నిధులు ఇవ్వలేదని, కేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వారానే నిధులు రావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి పని జరగాలన్న కేంద్ర ప్రభుత్వ నిధులే అని, ఎస్ఏఎస్సీఐ నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం రూ.259 కోట్లు విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రజలు తినే తిండి, పుట్టిన బిడ్డలకు టీకాలతో పీఎం ఆవాజ్ పథకం ద్వారా రాష్ట్రంలో రెండు లక్షల ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డబ్బులు పంచి గెలవాలని చూస్తున్నారని, బిజెపి ప్రజల ఆశీర్వాదాన్ని నమ్ముకున్నామన్నారు. పదిమంది బిజెపి కౌన్సిలర్లను గెలిపిస్తే ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తామని, ఇల్లందుకు రైల్వే ప్యాసింజర్ వచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అధికారంలో లేని బిఆర్ఎస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందని ఓట్లు వేయాలో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఆ ప్రాజెక్టు పైపులను వేసి మరల తీసింది వాస్తవం కాదా అన్నారు. రాష్ట్రంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలలో కమిషన్లు ఇస్తేనే బిల్లులు మంజూరు అవుతున్నాయని ఆరోపించారు. ఇల్లందుకు కేంద్ర విద్యాలయం తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇల్లందులో బిజెపి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటే పన్నులు పెంచమని, లంచాలు ఇవ్వడం, తీసుకోవడాన్ని అంతం చేస్తామని, జనరిక్ మెడికల్ షాపును ఏర్పాటు చేస్తామని తెలిపారు. సిఎస్ఆర్ ఫండ్స్ దుర్వినియోగం అవుతున్నాయని విమర్శించారు. మున్సిపల్ ప్రజలు ఆలోచించి బిజెపికి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంస్థగత ఇంచార్జ్ డాక్టర్ విజయ చంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ గౌడ్, నాయకులు దోమల మహేష్, మావునూరి మాధవ్, సేనాపతి మురళీకృష్ణ, మిరియాల వెంకటేశ్వర్లు, కొల్లి సంజీవరెడ్డి, రేవల్ల సందీప్, రాహుల్, పుణ్యా నాయక్, చిక్కా వెంకటేశ్వర్లు, నాయిని సైదులు, శివమ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి సరిత గెలుపుకై గడప గడపకు ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండపల్లి సరిత ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వార్డులో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు అలోచించి ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండపల్లి సరిత చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండపల్లి సరితను ఆదరించాలని కోరారు. వార్డులో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తారని కొండపల్లి సరిత ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ఇంచార్జ్ గా ఇల్లందుకు వచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని కొండపల్లి సరిత గణేష్ దంపతులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, దండ రాంచందర్, రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కటకం పద్మావతి ఇంటింటి ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఐక్య కూటమి బల్లపరిచిన బీఆర్ఎస్ 2వ వార్డు అభ్యర్థిని కటకం పద్మావతిని గెలిపించాలని కోరుతూ శనివారం ఆ పార్టీ శ్రేణులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా కటకం పద్మావతి రెండవ వార్డును ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో వార్డు ప్రజలు కటకం పద్మావతిని ఆదరించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిని మీ ఇంటి బిడ్డగా ఆదరించండి





**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని ఉల్లింగ విజయలక్ష్మి ని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు అన్నారు. శనివారం 16వ వార్డులో ఉల్లింగ విజయలక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని ఉల్లింగ విజయలక్ష్మి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, వార్డు ఇంచార్జ్ కాకటి భార్గవ్, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్, నాయకులు గుడివాడ వీరభద్రం, మల్లూరి శ్రీనివాస్, ఖాదర్, మదీనా మెడికల్స్ జానీ, నేషనల్ మెడికల్ జహీర్, ఉట్ల రాందాస్, ఉట్ల రాజేష్, రావూరి వెంకట్, బొగ్గుల విశ్వనాథ్, మంచాల సురేష్, లింగంపల్లి వెంకటేశ్వర్లు, నామవరపు సంతోష్, ఉట్ల రామదాస్, పింగిలి కమల్, చెరుకూరి వీరేందర్, ఏర్పుల సంతోష్, మహమూద్, వేముల నరేష్, చింటూ, రవి, ఆకాష్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ

- నాలుగు లేబర్ కోడ్‌లు, కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు డిమాండ్‌తో ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 7,ప్రజా జ్యోతి:** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం–2025, విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లుల వంటి కార్మిక, రైతు వ్యతిరేక నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఈనెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జంగిలి వెంకటరత్నం కూడా సమ్మెకు మద్దతు ప్రకటించారు.శనివారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆటో అడ్డాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఉపాధి హామీ కూలీల పని ప్రాంతాల్లో సార్వత్రిక సమ్మెపై విస్తృత ప్రచారం నిర్వహించారు. పెంట్లం ఉపాధి హామీ పని ప్రాంతంలో కూలీలతో జరిగిన సమావేశంలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అది సాధ్యం కాకపోవడంతో దొడ్డిదారిన బలహీనపరిచేందుకు విబిజి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ఫలితంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మోడీ సర్కార్ ఉరివేస్తోందని ఆయన విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న విలువైన చట్టాలను అప్రజాస్వామికంగా రద్దు చేసి, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా లేబర్ కోడ్‌లను తీసుకురావడం అన్యాయమని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఈ వెంకటేశ్వరరావు, రాంబాబు, సులోచన, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి స్వప్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి





**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పత్తి స్వప్న రంజిత్ ను వార్డు ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనుకయ్య కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 19వ వార్డులో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తేనే మున్సిపాలిటీని మరింతగా అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందన్నారు. అధికారంలో లేని పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులను ప్రజలు ఆదరించవద్దని సూచించారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పత్తి స్వప్న రంజిత్ చేతి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మాజీ కౌన్సిలర్ గా 19వ వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న పత్తి స్వప్న రంజిత్ ను గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏటూజడ్ శ్రీనివాస్, దండుగుల శివ, ఎస్. కె మక్బూల్, ప్రేమ్ కుమార్, సాపాటి రాజు, మధు బాబు, అజ్జు, బంగారు శ్రీనివాస్, సత్యం, స్వామి నాయక్, పాషా, పవన్, చింటూ, శివాజీ, అతహార్, సింధు, శోభ, అలివేలు, పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయాన్ని సందర్శించిన లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్



**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 7 – ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల పర్సనల్ డిపార్ట్మెంట్ కు నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ నాగశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారిని పర్సనల్ డిపార్ట్మెంట్ ఏజీఎం జివి మోహన్ రావు శాలువాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్ఈఓ మాట్లాడుతూ... కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలకు నూతనంగా వారు ఎల్వియుగా బాధ్యతలు స్వీకరించారని అందులో భాగంగా ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్ సందర్శించడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఎజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలోని వివిధ మైన్స్ మరియు డిపార్ట్మెంట్ వివరాలను, పర్మనెంట్ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంతో పాటు ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు డివైపిఎం జి. హరీష్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతిన్ హుస్సేన్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించాలని మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు స్వతంత్ర అభ్యర్థి సంద ప్రవీణ్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం 14వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించి, ఈనెల 11న జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. గత మున్సిపల్ పాలకవర్గంలో కౌన్సిలర్ గా సంద బిందు వార్డును ఎంతో అభివృద్ధి చేశారని, మరోసారి తనకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్వార్థపూరిత రాజకీయాలు చేయకుండా వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గత పాలకవర్గంలో కృషి చేయడం జరిగిందని, తనను వార్డు ప్రజలు గెలిపిస్తే మరల అదే పాలనను కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ సంద బిందు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బాలాజీ కల్యాణ మహోత్సవం

- శనివారం ప్రత్యేక పూజలు, కల్యాణం అనంతరం అన్నదానం





**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 7,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ మేనేజర్ శ్రీ పివి రమణ పర్యవేక్షణలో సక్రమంగా సాగింది. ఉదయం నుంచే ఆలయంలో విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.శాస్త్రోక్త విధానంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. కల్యాణాన్ని తిలకించిన భక్తులు స్వామివారికి ప్రత్యేక హారతులు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తుల జయజయ ధ్వానాలతో మార్మోగాయి.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విధాలా సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అంతటా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులు సంతృప్తిగా కార్యక్రమంలో పాల్గొనేలా ఆలయ నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించారు. వారి సహకారంతో కల్యాణ మహోత్సవం ప్రశాంతంగా, క్రమబద్ధంగా సాగింది.కల్యాణ మహోత్సవం అనంతరం కోటపాడు వాస్తవ్యులు శ్రీ పెద్దారపు పుల్లయ్య–లక్ష్మీ దంపతులు వారి కుమారులు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. అన్నదాన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగింది.ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను ఆలయ నిర్వాహకులు అభినందించారు. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో దాత కుటుంబానికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. కార్యక్రమం భక్తుల హర్షధ్వానాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# బొగ్గు పరిమాణం కన్నా నాణ్యతే ముఖ్యం

- వినియోగదారుల సంతృప్తే సింగరేణి లక్ష్యం
- ఈడీ (కోల్ మూవ్ మెంట్) & చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్



**టేకులపల్లి, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** బొగ్గు పరిమాణం కన్నా నాణ్యతే ముఖ్యమని ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్ అన్నారు. శనివారం ఇల్లందు ఏరియా కోయగూడెం పిఓ కార్యాలయంలో అన్ని గనుల ఉన్నత అధికారులు, అధికారులతో పవర్ పాయింట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు మార్కెట్ లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగిస్తున్నారని, బొగ్గు పరిణామం కన్న బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు ప్రతి అధికారి, ఉద్యోగి చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే సింగరేణి సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పాలసీ విధానం ద్వారా గతంలో బొగ్గు గనుల తవ్వకం కేవలం ప్రభుత్వ సంస్థలైన కోల్ ఇండియా, సింగరేణి సంస్థ పరిధిలో ఉండేవని, కానీ కేంద్ర ప్రభుత్వం 2020 నుండి ప్రైవేటు సంస్థలకు కూడా బొగ్గు గనులను వేలం వేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రైవేటు సంస్థలు అధునాతన సాంకేతికతను ఉపయోగించి తక్కువ ఖర్చుతో బొగ్గును వెలికితీస్తున్నాయని, ప్రైవేటు కంపెనీలు తాము తీసిన బొగ్గును ఎవరికైనా ఏ ధరకైనా అమ్ముకునే వెసులుబాటు ఉందని, ఇది సింగరేణికి నేరుగా మార్కెట్ పోటీని తెచ్చిపెట్టిందన్నారు. సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, కోల్ ఇండియాలోని ఇతర అనుబంధ సంస్థలతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉందని, సింగరేణిలో ఒక టన్ను బొగ్గు ఉత్పత్తికి సగటున రూ. 3,400 నుండి రూ. 4,000 వరకు ఖర్చవుతుండగా, వినియోగదారులకు నాణ్యతను బట్టి (గ్రేడ్) సగటున రూ.4,800 పై చిలుకు ధరకు విక్రయిస్తున్నారని గుర్తు చేశారు. కోల్ ఇండియాలో బొగ్గు నిల్వలు భూమికి తక్కువ లోతులో ఉండడం, ఓపెన్ కాస్ట్ గనులు ఎక్కువగా ఉండడం వల్ల వారు టన్ను బొగ్గును సుమారు రూ.1,600 నుండి రూ.2,500 ప్రారంభ ధరలకే (గ్రేడ్‌ను బట్టి) అందించగలుగుతున్నారు. ఈ భారీ ధరల వ్యత్యాసం కారణంగా మార్కెట్ లో సింగరేణి బొగ్గును కొనుగోలు చేయడానికి వినియోగదారులు కొంత వెనుకాడాల్సి వస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా అమెరికా, చైనా, ఐరోపా దేశాలు పర్యావరణ లక్ష్యాల కోసం బొగ్గు వాడకాన్ని తగ్గిస్తుండటంతో ఇండోనేషియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు తమ బొగ్గును భారత్ వంటి దేశాలకు తక్కువ ధరకు విక్రయించడానికి సిద్ధపడుతున్నాయని, ఈ విదేశీ బొగ్గు దిగుమతుల నుండి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడం సింగరేణికి ప్రస్తుతం ఒక ప్రధాన సవాలుగా మారిందన్నారు. వినియోగదారులు (ముఖ్యంగా థర్మల్ పవర్ ప్లాంట్లు) బొగ్గులోని జిసివీ ఆధారంగా ధర చెల్లిస్తారని, బొగ్గులో మట్టి, రాళ్లు కలిస్తే గ్రేడ్ పడిపోతుందని, దీనివల్ల సింగరేణికి ఆదాయం తగ్గుతుందన్నారు. నాణ్యత తగ్గితే సింగరేణికి భారీగా జరిమానాలు పడుతున్నాయని తెలిపారు. బొగ్గు నాణ్యతకు తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు చేశారు. బొగ్గుతో పాటు వచ్చే మట్టి, రాళ్లు (షేల్ అండ్ స్టోన్స్) కలవకుండా చూడాలని, లోడింగ్ పాయింట్ల వద్ద కఠినమైన తనిఖీలు చేపట్టాలని, గ్రేడ్ పడిపోకుండా మైనింగ్ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే వినియోగదారులకు జి-13 కంటే ఎక్కువ నాణ్యత గల బొగ్గును మాత్రమే సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు, మానవ వనరులను గరిష్ట స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా జియం వి.కృష్ణయ్య, జిఎం (మార్కెటింగ్ అండ్ కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జిఎం (క్వాలిటీ) ఏ. రవి కుమార్, కొత్తగూడెం రీజియన్ జిఎం (క్వాలిటీ) జె వెంకట రమణ, యస్వోటు జియం రామస్వామి, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహా రాజు, కోయగూడెం పి.ఓ గోవింద రావు, జెకె ఓసీ పిఓ జాకీర్ హుస్సేన్, డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డిజియం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్ డీజియం (సివిల్) రవి కుమార్, ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థినిని ఆశీర్వదించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన 11వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని అజ్మీరా సత్యవతిని ఆశీర్వదించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. విద్యావంతురాలు అయిన అజ్మీరా సత్యవతి వార్డు సమస్యల పరిష్కారంపై అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన 11వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని అజ్మీరా సత్యవతి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రేణుక, నాయకులు అజ్మీరా రవి (ఆర్మీ రవి), సునేష్ నాయక్, లావుడ్య శ్రీను, బన్సీలాల్ పాసి, పావురాల నాగేశ్వర రావు, కన్నెలాల్ పాసి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## డబుల్ ఓటింగ్ కార్డుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది



**పినపాక, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** ఒకే ఓటర్‌కు రెండు చోట్ల ఓటింగ్ కార్డులు ఉన్నట్లయితే వాటిలో ఒక కార్డును తొలగిస్తున్నామని తాసిల్దార్ గోపాల కృష్ణ, కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పినపాక మండల తాసిల్దార్ కార్యాలయంలో ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. కలెక్టర్, ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు డబుల్ ఓటింగ్ కార్డుల గుర్తింపు, తొలగింపు చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు అయి ఉంటే, ఆ వివరాలు సంబంధిత అధికారిక సైట్ లో అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. ఆ వివరాల ఆధారంగా సంబంధిత ఓటర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, వారి సమ్మతితో ఒక ఓటును మాత్రమే కొనసాగించి, మిగిలిన ఓటును తొలగిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ వల్ల ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా మారుతుందని, ఎన్నికల నిర్వహణలో గందరగోళం తగ్గుతుందని అధికారులు పేర్కొన్నారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

## ఈ బయ్యారం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు సన్మానం



**పినపాక, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** పినపాక మండలం ఈ బయ్యారం వర్తక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గతంలో ఎంపీవోగా పనిచేసినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ఆయన చురుకైన సహకారం అందించారని, ప్రస్తుతం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం ఆనందకరమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ–బయ్యారం క్రాస్‌రోడ్ వద్ద ఉన్న సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్రాస్‌రోడ్ ప్రాంతంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిన బాత్రూం సమస్యను పరిష్కరించాలని, అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, మోహన్ రావు, లక్ష్మణ్, గిద్దా సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల వేగవంతానికి చర్యలు

- ఉపాధి హామీ అమలుపై డి.ఆర్.డి.ఎ అదనపు డైరెక్టర్ ఎన్. రవి సమీక్ష





**దమ్మపేట, ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి డి.ఆర్.డి.ఎ అదనపు డైరెక్టర్ ఎన్. రవి శనివారం పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలో సోమవారం నాటికి కనీసం 50 మంది కూలీలు పని చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రస్తుతం మండలంలో సుమారు 800 మంది కూలీలు పని చేస్తున్నారని, ఒక్కో గ్రామ పంచాయతీకి సగటున 27 మంది హాజరవుతున్నారని తెలిపారు. మార్చి నెలాఖరు లోపు లేబర్ బడ్జెట్ పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెటీరియల్ పనులను పూర్తిచేయాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలను శుభ్రంగా ఉంచాలని, డంపింగ్ షెడ్లను రోజూ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తిచేసి విత్తనాలు నాటాలని తెలిపారు. ఈ సందర్భంగా అకినేపల్లి గ్రామ పంచాయతీ నర్సరీని ఎంపీడీవో బి. రవీంద్రారెడ్డి, ఏపీవో వి. సుధాకర్, సర్పంచ్ డి. నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ పాషాతో కలిసి పరిశీలించారు. నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని అభినందించారు.

## గుండెపోటుతో మృతిచెందిన బల్లెం బిక్షం కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం



**టేకులపల్లి, ఫిబ్రవరి 07, ప్రజాజ్యోతి:** మండలంలో గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త, గ్రామ శాఖ అధ్యక్షుడు బల్లెం బిక్షం కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆర్థిక సహాయం అందజేశారు. దశదిశ కర్మల నిర్వహణకు నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచుల ఆధ్వర్యంలో రూ.10,000 అందజేశారు. స్థానిక సర్పంచ్ సులనగర్ లక్ష్మా నాయక్ రూ.10,000, సులనగర్ యూత్ తరపున కేలోత్ కుమార్ రూ.8,000 ఆర్థిక సహాయం చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ రెండు క్వింటాళ్ల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ తరపున నూతన సర్పంచుల ఆధ్వర్యంలో మొత్తం రూ.28,000లను బిక్షం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్, సులనగర్ సర్పంచ్ లక్ష్మా నాయక్, బద్దుతండా సర్పంచ్ బానోత్ నరేష్, సుక్కలబోడు సర్పంచ్ రామ, మాజీ ఎంపీటీసీ భూక్య బాలకృష్ణ, కేలోత్ కుమార్, మూడు రాజ్ కుమార్, ఉండేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి ధనాల శ్రీనివాస్ బాబు గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 11న జరుగునున్న ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి ధనాల శ్రీనివాస్ బాబు కారు గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ప్రజలు ధనాల శ్రీనివాస్ బాబు కు ఓట్లు వేసి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, యండి రఫీ, వైకుంఠం, దేవా, కిరణ్, ప్రసాద్, రమేష్, కొండ కుమార్, సైదులు, శ్రీనివాస్, అనిఫా, రఘు, సీత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ముగి లక్ష్మి గెలుపుకై ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 11వ వార్డు అభ్యర్థిని మొగిలి లక్ష్మి గెలుపు కోసం శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 11వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మొగిలి లక్ష్మిని ఆశీర్వదించి, ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజాదరణ లేని పార్టీలు ఓట్ల కోసం వస్తుంటారని, అలాంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇల్లందు మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొగలి లక్ష్మిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జే వెంకటేశ్వర్లు, నాయకులు కళ్లెం కోటిరెడ్డి, బాబురావు, యువజన నాయకుడు వంగ లుకేష్ కుమార్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మీ ఇంటి బిడ్డను ఆశీర్వదించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థిని, మీ ఇంటి ఆడబిడ్డ గుగులోత్ ఉషా ను గెలిపించాలని శనివారం ప్రచారం నిర్వహించారు. 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థిని గుగులోత్ ఉషా ఎంతో విద్యావంతురాలు అని, ప్రతి సమస్యపై అవగాహన ఉంటుందన్నారు. ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతానని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని అభ్యర్థిని గూగుల్ ఉషా తెలిపారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థిని గుగులోత్ ఉషా తండ్రి గుగులోత్ బాబురావు సింగరేణి సంస్థలో గత 30 ఏళ్లకు పైగా పని చేసి పదవి విరమణ పొందారు. 11వ వార్డు ప్రజలు తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ బాబురావు, గుగులోత్ భారతి, బిందు, మధు, యాకుబ్, ఫైజాన్, రాజు, రమేష్, వెంకన్న, రాములు, రాజు, శ్రీను, ఉపేంద్ర, సరోజ, నర్సింహా, రాకేష్, రేవంత్, నగేష్, పవన్, వినోద్, కౌశిక్, లక్ష్మి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు చెక్... చట్టం కఠినం

- దమ్మపేటలో ఎయిడ్ సంస్థ అవగాహన ప్రచార రథం
- లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్షపై హెచ్చరిక





**దమ్మపేట, ఫిబ్రవరి. 07, (ప్రజాజ్యోతి)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ప్రచార రథాన్ని ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈ రథం ద్వారా బాల్య వివాహాలపై చట్టపరమైన నిబంధనలు, సామాజిక–ఆరోగ్య దుష్పరిణామాలపై ప్రజలకు వివరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, సహకరించినా లేదా వాటిలో పాల్గొన్న ప్రతిఒక్కరిపై ఒకే రకమైన కఠిన చట్టాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠంగా లక్ష రూపాయల వరకు జరిమానా, రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ సహకారంతో కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న వయస్సులో పిల్లలకు వివాహాలు చేయడం వల్ల శారీరక, మానసిక అభివృద్ధి సరిగా జరగకపోవడమే కాకుండా, పుట్టే పిల్లలు అంగవైకల్యాలతో పుట్టే ప్రమాదం ఉందని వివరించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా బాలికలు చదువులకు దూరమవుతూ, భవిష్యత్తులో అభివృద్ధి అవకాశాలను కోల్పోతారని హెచ్చరించారు. ఈరోజు పిల్లలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు వారి మీదే ఆధారపడి ఉందని పేర్కొంటూ, చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేసి వారి జీవితాలను అనర్థాల పాలుచేయొద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దారు రామ్ నరేష్, మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, సర్పంచ్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఎయిడ్ జిల్లా కోఆర్డినేటర్ రాజేష్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ విజ్ఞాన్ లో ఏఐ వర్క్ షాప్







**చర్ల, ఫిబ్రవరి 07: (ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రం లోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శనివారం డిస్కవర్ ది పవర్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశం పై ఎనిమిది ,తొమ్మిది, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో హైదరాబాద్ లోని ప్రముఖ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ ఇంజనీర్ సురవరం కపిల్ పర్యవేక్షణ లో ఏఐ ఇంజనీర్స్ గీతా ఛార్మి, నయోనిక లు విద్యార్థులకు బోధించారు. అలాగే కంప్యూటర్ ల్యాబ్ లో ఏఐని విద్యార్థులు ఎలా ఉపయోగించుకోవాలో ప్రాక్టికల్ గా బోధించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ సీనియర్ కపిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల చైర్మన్ డాక్టర్ డిఎన్ కుమార్ , ప్రతిభ లను అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు పాఠశాల అందించే సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని ప్రపంచంతో పోటీ పడాలంటే ఆధునిక టెక్నాలజీ ను ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలని సూచించారు. వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించిన కపిల్ వారి టీమ్ కి పాఠశాల డైరెక్టర్ హరిచరణ్, పిన్సిపాల్ వర్మ రాజు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలోనరసింహారావు,బోసుబాబు, ఉస్మాన్, క్రాంతి కుమార్,రాజా, సంగీత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## నక్సలైట్ల ఆయుధాల డంప్ స్వాధీనం



**చర్ల, ఫిబ్రవరి 07: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని గరియాబంద్ మెయిన్ పూర్–ఒడిశా సరిహద్దులో నక్సలైట్ల ఆయుధాల డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు. జనవరి 2026లో గరియాబంద్‌లో లొంగిపోయిన్స్ మావోయిస్టులను విచారించిన తర్వాత, నిషేధిత సంస్థ సిపిఐ మావోయిస్టు ఒడిశా రాష్ట్ర కమిటీ అగ్ర నాయకత్వం గరియాబంద్ జిల్లాలోని ఒడిశా రాష్ట్రాన్ని ఆనుకుని ఉన్న కొండ శ్రేణులలోని వివిధ ప్రదేశాలలో ఆటోమేటిక్ ఆయుధాలు సాంకేతిక బృందం ఆయుధ వర్క్‌షాప్ పరికరాలతో సహా భారీ మొత్తంలో ఇతర సామగ్రిని పడవేసినట్లు సమాచారం అందింది.అందిన సమాచారం ఆధారంగా, డంప్ సైట్‌లను గుర్తించి, జిల్లా పోలీస్ ఫోర్స్ ఈ –30 యొక్క ఆప్స్ బృందాన్ని శుక్రవారం జిల్లా ప్రధాన కార్యాలయం గరియాబంద్ నుండి పంపించారు. 36 గంటల పాటు నిరంతర శోధన ఆపరేషన్ తర్వాత, ఈ –30 బృందం రెండు ఇన్సాస్ , ఒక 303, ఒక కంట్రీ–మేడ్ పిస్టల్, ఒక సుర్కా (కంట్రీ–మేడ్ బి జి ఎల్ లాంచర్), రెండు 12 బోర్, రెండు సింగిల్–షాట్ ఆయుధాలు, 127 లైవ్ రౌండ్లు, 08 మ్యాగజైన్‌లు, 22 బి జి ఎల్ సెల్స్, ఒక బండిల్ ఎలక్ట్రిక్ వైర్ సాంకేతిక బృందం ఆయుధ వర్క్‌షాప్ నుండి వివిధ పరికరాలను మావోయిస్టులు ఆరు వేర్వేరు ప్రదేశాలలో పడేసినట్లు తెలిసింది. మావోయిస్టుల సాంకేతిక బృందం వారి అగ్ర నాయకత్వం యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఐ ఈ డి ల తయారీ వివిధ స్వదేశీ ఆయుధాలతో సహా ఆటోమేటిక్ ఆయుధాల మరమ్మత్తును నిర్వహించినట్లు తెలిసింది.గరియాబంద్ జిల్లా పోలీసులు గత ఒకటిన్నర సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నక్సల్ నిర్మూలన ప్రచారం "ఆపరేషన్ విరాట్" కింద, జనవరి 26, 2026 కి ముందు గరియాబంద్ ప్రాంతంలో చురుకుగా ఉన్న ధమ్తారి–గరియాబంద్–నువాపాడ డివిజన్‌కు చెందిన అన్ని జాబితా చేయబడిన మావోయిస్టులను లొంగిపోవడంలో/తటస్థీకరించడంలో విజయం సాధించారు. తదనంతరం, ఈ మావోయిస్టుల స్థావరాన్ని పునరుద్ధరించడంతో, ఈ –30 బృందం ఈ ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావాన్ని తగ్గిస్తూ ఉన్నాయని అధికారులు తెలియచేసారు .



# కన్నులవిందుగా నమస్కృతి వేడుక











**చర్ల, ఫిబ్రవరి 07:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురుదేవ్ విద్యాలయంలో గత మూడు రోజులుగా సాగుతున్న నమస్కృతి వేడుకలు అత్యంత కన్నుల విందుగా సాగింది చివరి రోజైన శుక్రవారం నమస్కృతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చర్ల మండల సిఐ రాజు వర్మ ,ఎస్ఐ నర్సిరెడ్డి, ఎస్ఐ కేశవులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ రాజు వర్మ ,ఎస్ఐ నర్సిరెడ్డి ,కేశవులను గురుదేవ్ విద్యాలయ యాజమాన్యం సాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చర్ల సీఐ రాజు వర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యపై శ్రద్ధ చూపాలని కష్టపడి చదవాలని విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రతిభను బయటకు తీయాలని క్రమశిక్షణగా మెలగాలని పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా నేర్చుకోవాలని తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు మరొకరితో తమ పిల్లల్ని పోల్చడం సరికాదని ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క రకమైన నైపుణ్యాన్ని కలిగి ఉంటారని వాటిని వెలికి తీసే ప్రయత్నం తల్లిదండ్రులు చేయాలని వారితో ఎక్కువ సమయాన్ని గడపాలని పిల్లవాడు ఎలా చదువుతున్నాడో లేదో ఏం చేస్తున్నాడో అని కని పెట్టుకోవాలని ఏరోజైతే మీరు పిల్లవాడి పై శ్రద్ధ చూపరో ఆనాటి నుండి పిల్లలు వేరే వాటిపై దృష్టి సాగిస్తారని తరువాత బాధపడిన ఉపయోగం ఉన్నదని కావున మొదటినుంచి పిల్లలపై తగు జాగ్రత్తలు తీసుకొని వారికి శ్రద్ధగా క్రమశిక్షణగా ఎలా మెలగాలో నేర్పాలని అన్నారు. చర్ల మండలం నుంచి విద్యార్థులు సివిల్స్ లో ర్యాంకును సాధించి ఐఏఎస్ ఐపీఎస్ లు అవ్వాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గురుదేవ్ విద్యాలయాల్లోని విద్యార్థులు అందరూ నృత్య ప్రదర్శనలు చేసారు .ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు అతిథులు కనులు విందుగా కార్యక్రమాన్ని తిలకించారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాటశాల సిబ్బందిని గురుదేవ్ విద్యాలయ ప్రిన్సిపల్ అభినందించారు.

# ఖాళీ కడుపుతో ఈ వాటర్ తీసుకుంటే.. అన్ని రకాలుగా మేలు

బార్లీ వాటర్ ఒక ఆరోగ్యకర పానీయం. అనేక పోషకాలతో నిండి, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. బార్లీ వాటర్ ప్రత్యేకత ఏమిటనేది ఇప్పుడు తెలుసుకుందాం. బార్లీని మరిగించి, ఆ ద్రవాన్ని వడకట్టగా వచ్చేదే బార్లీ వాటర్. ఇది దాహం తీర్చడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఆసియా, యూరప్లలో ఇది ఎంతో ఇష్టమైన హెల్త్ డ్రింక్. అనేక ఆరోగ్య సమస్యలకు గృహవైద్యంగా ఉపయోగిస్తారు. వార్లీ వాటర్ ను గోరువెచ్చగా లేదా చల్లగా తీసుకోవచ్చు. ఖాళీ కడుపుతో తీసుకున్నా దీని ప్రయోజనాలు శరీరానికి అందుతాయి.



**1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:** బార్లీ వాటర్ జీర్ణక్రియకు అద్భుతంగా మెరుగుపరుస్తుంది. ఇందులో సమృద్ధిగా లభించే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను శాంతపరచి, అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

**2. గుండె ఆరోగ్యం:** బార్లీ వాటర్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే పొటాషియం (78 మి.గ్రా), మెగ్నీషియం (11 మి.గ్రా) సోడియం స్థాయిలను సమతుల్యం చేసి, రక్తపోటును నియంత్రిస్తాయి. ఫైబర్ కొలెస్ట్రాల్ ను తగ్గించి, గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

**3. బరువు తగ్గడం:** బార్లీ వాటర్ తక్కువ కేలరీలతో బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది, తద్వారా అతిగా తినడం తగ్గుతుంది. ఇది ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహిస్తుంది.

**4. చర్మం నిగారింపు:** బార్లీ వాటర్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షిస్తాయి. విటమిన్ సీ, సెలెనియం వంటి యాంటీఆక్సిడెంట్లు ముడతలు, సన్నని గీతలను తగ్గించడంలో తోడ్పడతాయి. దీనిని క్రమం తప్పకుండా తాగడం వల్ల స్పష్టమైన, కాంతివంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందవచ్చు.

**5. రోగనిరోధక శక్తిని పెంచుతుంది:** బార్లీ వాటర్ లోని విటమిన్ సీ, ఐరన్ (0.3 మి.గ్రా), మెగ్నీషియం రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఈ పోషకాలు అంటువ్యాధులతో పోరాడే శ్వేత రక్త కణాల ఉత్పత్తికి సహాయపడతాయి. దీనిని క్రమం తప్పకుండా తాగడం వల్ల ఆరోగ్యంగా ఉండి, అనారోగ్యాలను నివారించవచ్చు. ఇమ్యూన్ వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

**6. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:** బార్లీ వాటర్ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచదు. మధుమేహం ఉన్నవారికి లేదా చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి ఇది మంచి పానీయం. దీనిలోని ఫైబర్.. షుగర్ కంటెంట్ ను నెమ్మదింపజేస్తుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయి స్థిరంగా ఉంటుంది.

**7. శరీరాన్ని శుభ్రపరుస్తుంది:** బార్లీ వాటర్ సహజ డిటాక్సిఫైయర్ గా పనిచేసి, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. బార్లీలోని ఫైబర్ విష పదార్థాలను బంధించి జీర్ణ వ్యవస్థ నుండి తొలగిస్తుంది. ఇది మూత్రపిండాల పనితీరుకు మద్దతు ఇచ్చి, అదనపు ద్రవాలను తొలగిస్తుంది. దీనిని రోజూ తాగడం వల్ల శరీరం శుభ్రంగా ఉండి, సక్రమంగా పనిచేస్తుంది.

## ఘనంగా రమాబాయి 128వ జయంతి వేడుకలు

♦ మాల జన సమితి ఆధ్వర్యంలో



**అశ్వాపురం, ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి దినపత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోపురం మండల పరిధిలో మాల జన సమితి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత సతీమణి రమాబాయి జయంతి వేడుకలు. శనివారం అశ్వాపురం లోని కాల్వబజార్ నందు మాల జనసమితి నాయకులు చెట్టి సురేష్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ రమాబాయి చేసిన త్యాగాలు ఎంతో ప్రతిష్టత్మకమైనవి గా పేర్కొన్నారు.విశ్వజ్ఞానీ అంబేద్కర్ సతీమణి విశ్వామాత అమ్మా రమాబాయి అంటే ఒక త్యాగం, రమాబాయి అంటే ఒక పోరాటం అని ఆయన అన్నారు.చివరకు ప్రతి ఒక్కరి కోసం కన్న నలుగురి బిడ్డలను కూడా పోగొట్టుకున్న ఒక మహాతల్లి, అసమానతలతో నిండిపోయిన సమాజం కోసం తన ముగ్గురు మగ బిడ్డలను మరియు ఒక ఆడ బిడ్డను కోల్పోయిన మహనీయురాలని, దళితులలో ఆమె జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తిదాయకం అని,తమ జీవిత కొవ్వొత్తులు కరిగిపోతూ మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ భూమి మీద నేను ఎవరికీ అయినా రుణపడి వున్నాను అంటే అది కేవలం నా భార్య అయిన రమాబాయి కి మాత్రమే అని అంబేద్కర్ కంటతడి పెట్టుకోవడం విశేషం.ఈ భారతదేశ తలరాతను మార్చిన ప్రపంచ మేధావి, నవ బుద్ధుడు, బోధి సత్వ బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి త్యాగమూర్తి అమ్మ రమాబాయి అంబేద్కర్ అని, తల్లికి ఈ దేశమంతా ఎప్పటికి రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ధ్రువ కుమార్. సిద్ది విలాసం. కుమారి. జూపెల్లి దేవ శివరాజ్. చెట్టి కమల కుమారి. శ్రేయాన్వి పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి ఇంటింటి ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కోర్లపాటి కిరణ్ ను గెలిపించాలని శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న తనను ఆదరించి ఈనెల 11న జరిగే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్టాల్లో ఉండే తనను వార్డు ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, సతీష్ పాసి, నాయిని వెంకటేశ్వర్లు, లలిత్, శరత్, మాతంగి రమేష్, మహేందర్, నిహాల్ పాల్గొన్నారు.

## పెండేల రాజు గెలుపు కోసం ముమ్మర ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెండెల రాజు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెండేల రాజు ను ఆదరించి ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని, ఇతర పార్టీలను ప్రజలు ఆదరించవద్దని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడిశెట్టి రాజు, బాబా, జేమ్స్ విక్కీ, వాజీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.